RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 16 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 11 సెప్టెంబర్ 2026 - 17 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల 5-00

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

2



# శభాష్ రాజశేఖర్

- పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ దగ్గర నుంచి ఐ.ఎస్.ఓ 9001-2015 ఉత్తమ ప్రశంసపత్రం అందుకున్న రాజశేఖర్
- వచ్చిన 4నెలల కాలంలో జిల్లా లొనే మేనకూరు టాప్
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తున్న మేనకూరు పంచాయతీ కార్యదర్శి
- జిల్లా కలెక్టర్ ఆదేశాలను పక్కాగా అమలు చేస్తూ
- జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవికి మంచి పేరు తెస్తూ
- సర్ కార్యక్రమాన్ని మేనకూరు పంచాయతీ లో విజయవంతంగా పూర్తి చేసిన రాజశేఖర్
- అవినీతికి దూరంగా వుంటూ
- నీతివంతమైన పరిపాలన అందిస్తూ
- మేనకూరు పంచాయతీ ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్న రాజశేఖర్ రెడ్డి

**మేనకూరు పండ్లూరు పంచాయతీలు ఆ అధికారికి రెండు కళ్ళు, రెండు పంచాయితీల్లో అభివృద్ధి పరవళ్ళు తొక్కుతోంది ఆ అధికారి ఆధ్వర్యంలో. ఆ అధికారి పేరు రాజశేఖర్ రెడ్డి. జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి బదిలీ పై వచ్చిన రాజశేఖర్ రెడ్డి, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు అనే పేరు ప్రఖ్యాతులు ప్రజలు నుంచి తెచ్చుకున్నారు. ప్రజల నుంచి ప్రశంసలు అందుకోవడం ఆ అధికారికి కొత్త కాదు. జిల్లా పంచాయతీ అధికారిణి దగ్గర రాటదేలిన రాజశేఖర్ తనకు అప్పగించిన బాధ్యతలను చక్కగా నిర్వహిస్తున్నారు. రాజశేఖర్ అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే రాజశేఖర్ లాగా ఉంది మేనకూరు పండ్లూరు గ్రామాల్లో పరిస్థితి. పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత లాగా రాజశేఖర్ వయస్సు చిన్నది కావచ్చు ఆయన ఆలోచనలు పెద్దవి. అనితకాలంలో మేనకూరు పండ్లూరు గ్రామాల పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించి కొద్దీ నెలలు అయినా ఆ అధికారి అందిస్తున్న సుపరిపాలన జిల్లా స్థాయిలో తొలి అవార్డు వచ్చేలా చేసింది వివరాల్లోకి వెళ్తే....**



పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ దగ్గర నుంచి అవార్డును స్వీకరిస్తున్న మేనకూరు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి

**నాయుడుపేట(మీతీర్పు):**
నాయుడుపేట మండలం మేనకూరు మేజర్ పంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డి తన మార్క్ చూపిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలను పంచాయతీ లో అమలు చేస్తూ, జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ అదేశలను పక్కాగా అమలు చేస్తూ, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవికి మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తూ అధికారి అంటే రాజశేఖర్ లాగా ఉండాలి అనే విధంగా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం

➤ మిగతా 2వ పేజిలో..

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు
- విశేషంగా తరలివచ్చిన భక్తులు.. ప్రసాద వితరణ, అన్నదానం..

**కావలి (మీ తీర్పు):**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కావలి పట్టణంలోని శ్రీకలుగోల శాంభవి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన భారీ విగ్రహం భక్తులను ఆకట్టుకున్నది. పట్టణంలోని జొన్నాయిగుంట వద్ద భక్తులు ఏర్పాటు చేసిన 30 అడుగుల మట్టితో తయారుచేసిన విగ్రహం సూపరులను ఆకట్టుకుంది. అదేవిధంగా గాయత్రి నగర్ లోని మహేంద్ర లేఅవుట్ లో ఏర్పాటు చేసిన విగ్రహం, ఇందిరానగర్ వెంగళరావునగర్, జనతా పేట వైకుంఠపురం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు భారీ సెట్టింగ్ లతో అందంగా విద్యుత్ అలంకరణలతో చూడముచ్చటగా తయారు చేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో వినాయక మండపాల వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహక కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు, యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు తదితర కార్యక్రమాలతో ఉత్సవ ప్రాంగణాలు సందడిగా మారాయి. గణనాథుని నామస్మరణతో పట్టణంలోని పలు ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.





## అదిరిందయ్య బైరి



8

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# కరీంనగర్‌లో 49,025 మంది విద్యార్థులకు 'స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్'

**సెప్టెంబర్ 16న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**పోషకాహారం, ఏకాగ్రత, హాజరు పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు**

**కరీంనగర్ మార్కెట్ యార్డులో రూ.8 కోట్లతో 50 వేల మంది విద్యార్థుల సామర్థ్యంతో కమ్యూనిటీ కిచెన్**

**17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అల్పాహారం**

కరీంనగర్ :
పాఠశాల విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, హాజరు, విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్టనర్ గా
చేపట్టిన " స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్" ను కరీంనగర్ జిల్లాలో విస్తరిస్తోంది. ఇందులో భాగంగా కరీంనగర్ మార్కెట్ యార్డులోసుమారు రూ. 8 కోట్ల వ్యయంతో, రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సెప్టెంబర్ 16న రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు. కరీంనగర్‌లోని ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల్లోని 17 మండలాల పరిధిలో 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన మొత్తం 49,025 మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించనున్నారు.
ఈ కార్యక్రమాన్ని హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా అమలు చేయనుంది.

అల్పాహారం వల్ల ఉపయోగాలు
ఉదయం పూట విద్యార్థులు ఆకలితో ఉండకుండా పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం వల్ల వారు పాఠశాలలో చురుకుగా పాల్గొనే అవకాశం పెరుగుతుంది. అల్పాహారం విద్యార్థుల ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, భావోద్వేగ అభివృద్ధి, తరగతి గది భాగస్వామ్యం, విద్యా పనితీరు మెరుగుపడేందుకు దోహదపడుతుంది.
అల్పాహారం అందుబాటులో ఉండటం వల్ల పాఠశాల హాజరు కూడా పెరుగుతుంది. ముఖ్యంగా ఉపాధి కోసం తెల్లవారుజామునే పనులకు వెళ్లే పేద, మధ్యతరగతి తల్లిదండ్రులకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుంది.
ఒక సాధారణ అల్పాహారం ఆకలి కారణంగా వచ్చే అలసటను నివారించి, విద్యార్థులకు అభ్యాసానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. ఇది పిల్లల భవిష్యత్తుపై, తద్వారా భవిష్యత్ దేశ నిర్మాణంపై పెట్టే చిన్న కానీ విలువైన పెట్టుబడి.

కోడంగల్‌లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం
ఈ అల్పాహార కార్యక్రమాన్ని 2024 డిసెంబర్‌లో కోడంగల్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. అక్కడ కార్యక్రమం అమలుతో విద్యార్థుల హాజరు 75 శాతం నుంచి 90 శాతానికి పెరిగినట్లు గుర్తించారు.
అదేవిధంగా ఉదయం సమయంలో విద్యార్థులలో ఏకాగ్రత పెరగడం, తరగతి గదిలో భాగస్వామ్యం మెరుగుపడటం, సమయపాలన పెరగడం, ఆలస్యంగా పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గడం వంటి సానుకూల ఫలితాలు నమోదయ్యాయి.
పాఠశాలలకు అందుతున్న ఈ మద్దతుపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
కోడంగల్‌లో పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.
ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని సుమారు:
- 17,72,291 మంది విద్యార్థులు
- 23,106 ప్రభుత్వ పాఠశాలలు
- 31 జిల్లాల్లో 31 కేంద్రీకృత మెగా/కమ్యూనిటీ కిచెన్లు
- 1,400 పంపిణీ వాహనాలు
- సుమారు 5,000 మంది సిబ్బంది

ప్రయోజనం పొందేలా ప్రతిపాదిత అమలు నమూనాను రూపొందించారు.

కేంద్రీకృత వంటశాలల ప్రత్యేకత
కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ల ద్వారా ప్రతిరోజూ విద్యార్థులకు పోషకమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన అల్పాహారాన్ని నిర్ణీత సమయంలో అందించేందుకు వీలు కలుగుతుంది.
దోస, మిల్లెట్ ఇడ్లీ, పూరీ వంటి ప్రత్యేక మెనూలను పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే విధమైన నాణ్యతతో అందించడం కేంద్రీకృత వంటశాలల ద్వారా సాధ్యమవుతుంది.
అలాగే వంటగది పనుల నుంచి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విముక్తి పొంది పూర్తిగా బోధన, విద్యార్థుల అభ్యాసంపై దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుంది.

వారపు మెనూ:
- సోమవారం: ఇడ్లీ – సాంబార్
- మంగళవారం: పూరీ – ఆలూ కుర్మా
- బుధవారం: దోశ – చట్నీ
- గురువారం: ఉప్మా – చట్నీ
- శుక్రవారం: మిల్లెట్ ఇడ్లీ – సాంబార్
- శనివారం: బోండా – చట్నీ

విద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.
పోషక సమతుల్యత కోసం ఆహారంలో అవసరమైన పోషకాలను చేర్చడంతో పాటు, విద్యార్థుల వయస్సుకు తగిన మోతాదులో, వారికి సుపరిచితమైన ఆహార పదార్థాలతో మెనూను రూపొందించారు. ఈ మెనూ రూపకల్పనలో చీ×చీ సహకారం తీసుకున్నారు.

కరీంనగర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా అల్పాహారం పొందే విద్యార్థులు
- హుస్నాబాద్ నియోజకవర్గం: 16,544 మంది విద్యార్థులు
- మానకొండూర్ నియోజకవర్గం: 8,645 మంది విద్యార్థులు
- చొప్పదండి నియోజకవర్గం: 7,481 మంది విద్యార్థులు
- కరీంనగర్ నియోజకవర్గం: 16,355 మంది విద్యార్థులు

మొత్తంగా 49,025 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ అల్పాహారం అందనుంది.

రూ.245 కోట్లతో 31 కమ్యూనిటీ కిచెన్లు
రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 31 కమ్యూనిటీ కిచెన్లను సుమారు రూ.245 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.
ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై పూర్తిస్థాయి దృష్టి పెట్టలేడు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఉత్సాహంగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అల్పాహారం పథకం విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడటంతో పాటు పేద తల్లిదండ్రులకు కూడా ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుంది.

# శభాష్ రాజశేఖర్




**మొదటిపేజీ తరువాయి..** అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇటు మేనకూరు అటు పండ్లూరు ప్రజలకు చేరవేస్తూ, ప్రభుత్వం కు మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారు రాజశేఖర్. అభివృద్ధి సంక్షేమం రెండు పంచాయతీల్లో చక్కగా పక్కాగా నిర్వహిస్తున్నారు రాజశేఖర్. మేనకూరు పంచాయతీ లో నిర్వహించిన సర్ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు రాజశేఖర్. తిరుపతి జిల్లాలోనే మొట్ట మొదటి అవార్డు ఐ.ఎస్.ఓ 9001-2015 అవార్డు మేనకూరు పంచాయతీని ముద్దడింది. రాజశేఖర్ విధుల్లో చూపిస్తున్న నిబ్బద్ధత వల్లే మేనకూరు పంచాయతీ కి అవార్డు వచ్చింది అనడంలో సందేహం లేదు. ఉన్నత అధికారులు ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు రాజశేఖర్. ప్రజల దగ్గర రాజశేఖర్ రెడ్డి కి మా రాజశేఖర్ అనే విధంగా ప్రజలకు మంచి సేవలు చేస్తున్నారు రాజశేఖర్. అవినీతికి దూరంగా నీతివంతమైన సుపరిపాలన అందిస్తున్నారు మేనకూరు పంచాయతీ కార్యదర్శి. ఉన్నత అధికారులు దగ్గర శభాష్ రాజశేఖర్ అనిపించుకుంటున్నారు మేనకూరు పండ్లూరు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో రాజశేఖర్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి జిల్లా అధికారులు చేత శభాష్ రాజశేఖర్ అనిపించుకోవలని మేనకూరు పండ్లూరు పంచాయతీ ప్రజలు ఆశిస్తున్నారు.

# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

**కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సీఎం, కుటుంబ సభ్యులు**



**తిరుమల(మీతీర్పు):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవేంకటేశ్వర స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం సంప్రదాయ వస్త్రధారణలో సతీ సమేతంగా తిరుమలకు చేరుకున్న ఆయనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం వేద మంత్రాల నడుమ అర్చకులు సీఎంకు పరివట్టం కట్టి, పట్టువస్త్రాలను తలపై ఉంచారు. అనంతరం సీఎం దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ప్రభుత్వం తరపున శ్రీవారికి లాంఛనంగా పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టమని స్వామివారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురవాలని, భారత్ అగ్రగామి దేశంగా తయారు కావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా మారాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంపదలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామిపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు అపారమైన నమ్మకం ఉందని సీఎం పేర్కొన్నారు. దేశ, విదేశాల్లోని భక్తులు ఒక్కసారైనా శ్రీవారిని దర్శించుకోవాలని కోరుకుంటారని అన్నారు. స్వామివారి సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి దర్శన భాగ్యం కల్పించాలని టీటీడీ పాలకమండలిని అధికారులకు సూచించారు. తిరుమలలో క్రమశిక్షణతో కూడిన ఆలయ నిర్వహణ దేశంలోని ఇతర ఆలయాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. శ్రీవారి ఆలయాన్ని చక్కగా నిర్వహిస్తున్న పాలకమండలి, అధికారులను అభినందించారు. ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించేలా అందరూ పనిచేయాలని కోరారు.

## పెద్ద శేషవాహనంపై శ్రీమలయప్ప స్వామి దర్శనం

సాలకట్ల బ్రహ్మోత్సవాల తొలిరోజు తిరుమాడ వీధుల్లో పెద్ద శేషవాహనంపై కొలువు దీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారిని సీఎం చంద్రబాబు దంపతులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనం అందించారు. సీఎం సతీమణి భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి శ్రీవారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి ఆలయంలో టీటీడీ రూపొందించిన శ్రీవారి క్యాలెండర్, డైరీ సహా వివిధ ప్రచురణలను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర సహా టీటీడీ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# నేరాల నియంత్రణ పై దృష్టి పెట్టాలి... డిఎస్పి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ

**కావలి (మీ తీర్పు ) :** నేరం జరిగిన తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు చర్యలే కీలకమని కావలి డిఎస్పీ వి.వి రమణ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనంలో శుక్రవారం కావలి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు,ఎస్సై తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ పరిధిలో నమోదైన పెండింగ్ కేసుల పురోగతి, చోరీ కేసుల్లో రికవరీలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ప్రతి పోలీస్ స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ పోలీసుల పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా అధికారులు పనిచేయాలని కోరారు. ప్రజలకు మరింత మెరుగైన భద్రత కల్పించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి నివారణ చర్యలు దిశగా ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలన్నారు. రాత్రి వేళల్లో అనుమానస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా పెంచి, ప్రధాన కోడళ్లు, రద్దీ ప్రాంతాలు, ఒంటరి ప్రాంతాలు, నివాస ప్రాంతాల్లో పెట్రోలింగ్ ను మరింత పటిష్టం చేయాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ సిఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## దామిశెట్టి శాంతమ్మ మృతికి ... వైకాపా నాయకుల సంతాపం



**కావలి (మీ తీర్పు):**
వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు తల్లి, మాజీ మండల అధ్యక్షురాలు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దామిశెట్టి శాంతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ,నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైకాపా నాయకులు శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, దామిశెట్టి శాంతమ్మల ప్రజా జీవితంలో అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రజలతో మమేకమై పనిచేస్తూ తనదైన సేవా భావంతో మంచి గుర్తింపు పొందారన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి రాజకీయంలో ఉంటూ పార్టీకి, ప్రజలకి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. వీరిద్దరి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ల దరఖాస్తు గడువు పెంచాలి



వినతి పత్రాన అందజేస్తున్న సిపిఎం నాయకులు

**కావలి (మీ తీర్పు):** రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ఇచ్చిన కాల పరిమితిని మరింత పెంచాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఎలీషా బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ.. కొత్త పెన్షన్ల కోసం ప్రభుత్వం ఇచ్చిన గడువు సరిపోదన్నారు. దరఖాస్తుల ప్రక్రియకు కేటాయించిన సమయంలో మూడు రోజులు ప్రభుత్వ సెలవులు ఉన్నాయని, దీంతో అర్హులైన అనేక మంది దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు కూడా అనేక మంది అర్హులకు ఇబ్బందికరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిబంధనలను సడలించి, దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై. కృష్ణమోహన్, జి. మధుసూదనరావు, బి. కృష్ణయ్య, సీఐటీయూ నాయకులు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు...పరిష్కారం లక్ష్యం

**కావలి (మీ తీర్పు):**
కావలి పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే డివి. కృష్ణారెడ్డి చర్యలు చేపట్టారు. బుడంగుంట రైల్వే గేటు వద్ద రైల్వేశాఖ డిఈ తో పాటు సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం స్థల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల నుంచి వెంగళరావు నగర్, తుఫాన్ నగర్,బాలకృష్ణ రెడ్డి నగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల ప్రజలు బజారుకు వెళ్లాలంటే రైల్వే గేట్ దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అదే సమయంలో రైల్వే ట్రాక్ వద్ద గేటు వేసి ఉండటంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువెళ్లడం జరిగింది. స్పందించి ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూసే దిశగా రైల్వే శాఖ అధికారులతో కలిసి కచ్చేరిమిట్ట- ఫైర్ ఆఫీస్ రోడ్డు మార్గంలో రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం చేపడితే ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు లేకుండా ఉంటాయని స్థల పరిశీలన చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రైల్వే అధికారులు కూడా సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు వేగవంతంగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,



రైల్వే గేటు వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అధికారులు

స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషి చేయాలి

**కావలి (మీ తీర్పు ):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకులకు పిలుపునిచ్చాడు. పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో కావలి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ వైకాపా హయాంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు రెండున్నర సంవత్సరం అవుతుందని ఈ కాలంలో ఏ విధంగా అవినీతి అక్రమాలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కొత్త పెన్షన్లు ఇస్తామని చెబుతూ ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు చంద్రబాబు రకరకాల కుట్రలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని మరిచి వైకాపా నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు, రౌడీషీట్లు పెట్టి వేధిస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను ప్రశ్నిస్తే వైకాపా నాయకులు మీద అక్రమంగా కేసులు బనాయించటం జరుగుతుందన్నారు. సొంత పార్టీ నాయకుల మీద కూడా అక్రమంగా కేసులు బనాయించడం వారిని భయభ్రాంతులకు గురి చేయటం కావలి ఎమ్మెల్యే కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కావలి నియోజకవర్గం పరిశీలకులు రంగారెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కావలి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ఐడి కార్డులు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి కాకాణి

# జాతీయ లోక్ అదాలత్ తో సత్వర న్యాయం




మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి

**కావలి (మీ తీర్పు ):**
కావలి మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం స్థానిక కోర్టు భవనాల సముదాయ ప్రాంగణంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి పాల్గొన్నారు. 4100, సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టు లో పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలతో ద్వారా సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కుటుంబ వివాదాలు, బ్యాంకు బకాయిలు, సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్ తదితర కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమ్, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి, సభ్యులు సునీల్ కుమార్ సింగ్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## నాణ్యతతో.. గడువులోగా ఆలయ పనులు పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఆలయ అధికారులు

**కావలి( మీ తీర్పు ):** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కావలి ఎమ్మెల్యే డీ వీ.కృష్ణారెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ, పునర్నిర్మాణ పనులను పరిశీలించి వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ, క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడకుండా భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, ఆలయ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

**నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్..**

**త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల**

**హైదారాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాత 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు. 544 ఖాళీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని అభ్యర్థులు గుర్తించాలని కమిషన్ సూచించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో గతంలో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగదని అభ్యర్థులు గమనించాలి. కొత్త నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అందులో పేర్కొనే పోస్టుల సంఖ్య, అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం వంటి వివరాలను అభ్యర్థులు తప్పనిసరిగా పరిశీలించాలి. కొత్త నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ తన వెబ్‌నోట్‌లో పేర్కొంది. దీంతో డిగ్రీ కాలేజీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కొత్త ప్రకటన కోసం వేచి చూడాల్సి ఉంటుంది.

# పండగ పూట పస్తులే...

- 9 నెలలుగా జీతాల కోసం ఎదురుచూపులు..
- వినాయక చవితి రోజు కూడా చేతిలో చిల్లిగవ్వలేదు...

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తెల్లవారుజామునే రోడ్లు పైకి వచ్చి చెత్తను తొలగించే పారిశుద్ధ కార్మికుల జీవితాల్లో మాత్రం పండుగ వెలుగులు కనిపించడం లేదు. నెలలు తరబడి జీతాలు అందక కుటుంబం భారంగా మారడంతో వారు కన్నీటి పర్యంతమవుతున్న తీరు అల్లూరు మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది.



**కావలి (మీ తీర్పు ):** అల్లూరు నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు 9 నెలల జీతాల బకాయిగా ఉన్నాయని వారి వాపోతున్నారు. నెలలుగా కనీసం ఒక్క నెల జీతం కూడా ఇవ్వకపోవడంతో కుటుంబాలు ఎలా పోషించాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని కన్నీటి పర్యంతం అవుతున్నారు . ప్రజల ఇళ్ళ ముందు వీధుల్లో చెత్తను తొలగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నాం. మాకు మాత్రం నెలలు తరబడి జీతాలు రావడం లేదు. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, నిత్యవసరాలు అన్ని అప్పుల పైనే నడుస్తున్నాయని వారు వాపోతున్నారు. జీతాల కోసం అధికారులను పలుమార్లు సంప్రదించిన తమ సమస్య పరిష్కారం కాలేదని కార్మికులు చెబుతున్నారు. అదేవిధంగా వాటర్ స్కీం సిబ్బంది పరిస్థితి కూడా దైర్యంగానే ఉందని కార్మికులు చెబుతున్నారు వారికి సైతం పది నెలలుగా జీతాలు బకాయిగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారిశుద్ధ కార్మికులకు రావాల్సిన జీతాలు ఇవ్వాలని వేడుకుంటున్నారు.

## పింఛన్ దరఖాస్తులో " స్టార్ " గుర్తుల గందరగోళం..

**దగదర్తి సచివాలయంలో ఉద్రిక్తత... అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆరోపణలు..**

**కావలి (మీ తీర్పు ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో బాగంగా ఆన్లైన్ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని దగదర్తి మండల తెదేపా యువ నాయకులు మాలేపాటి లోకేష్ ఆరోపించాడు. గ్రామంలో అర్హులైన కొంతమంది పింఛన్ లబ్ధిదారులకు దరఖాస్తు చేసేందుకు దగదర్తి గ్రామ సచివాలయంలోకి వెళ్లడం జరిగింది. అక్కడ ప్రైవేటు వ్యక్తులు ల్యాప్ టాప్ తో కూర్చొని పని చేస్తున్న విషయాన్ని గమనించి సచివాలయ అధికారులకు, తాసిల్దారులకు విషయాన్ని తెలియజేశారు. కొన్ని అర్జీలపై స్టార్ సింబల్ వేసి వాటిని మాత్రమే ఆన్లైన్ చేస్తూ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్న విషయం తెలుసుకొని ఆరా తీశారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారిక సిబ్బంది కాకుండా ప్రైవేట్ వ్యక్తులు ఆన్లైన్ ప్రక్రియలో పాల్గొనడం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దింతో ఇరువురి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి నాయకులు దగదర్తి లో జరుగుతున్న అన్యాయాన్ని



స్టార్ గుర్తులతో ఉన్న పింఛన్ దరఖాస్తులు ఇలా..



తాసిల్దార్ తో మాట్లాడుతున్న యువ నాయకులు మాలేపాటి లోకేష్

# విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం

**కావలి (మీ తీర్పు):** పట్టణ పరిధిలోని మద్దూరుపాడు లోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలోని సర్ ఎం. విశ్వేశ్వరయ్య విగ్రహానికి కళాశాల చైర్మన్ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. రావు మాట్లాడుతూ భారతదేశ ప్రఖ్యాత ఇంజనీర్, రాజనీతిజ్ఞుడు, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబర్ 15న కర్ణాటకలోని ముద్దెనహళ్లిలో జన్మించారని తెలిపారు. ఆయన పూర్వీకులు ప్రకాశం జిల్లా మోక్షగుండం గ్రామానికి చెందినవారని పేర్కొన్నారు. బెంగళూరు సెంట్రల్ కాలేజీలో బీఏ, పూణే కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో సివిల్ ఇంజనీరింగ్ పట్టా పొందారని వివరించారు. మైసూరులోని ప్రఖ్యాత కృష్ణరాజ సాగర్ (కేఆర్ఎస్) డ్యామ్ నిర్మాణంలో చీఫ్ ఇంజనీర్‌గా కీలక పాత్ర పోషించారని కొనియాడారు. 1912 నుంచి 1918 వరకు మైసూరు సంస్థానానికి దివాన్‌గా పనిచేసిన విశ్వేశ్వరయ్య మైసూర్ స్టేట్ బ్యాంక్, శాండల్ ఆయిల్ ఫ్యాక్టరీ, భద్రావతి ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్ వంటి అనేక సంస్థలు, పరిశ్రమల స్థాపనకు కృషి చేశారని చెప్పారు. దేశానికి ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1955లో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించిందని తెలిపారు. బ్రిటన్ ప్రభుత్వం కూడా ఆయనకు నైట్ కమాండర్ (ఖజ×జు) బిరుదును ప్రదానం చేసిందన్నారు.

దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, విశ్వేశ్వరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమాజ అభివృద్ధికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డేను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులర్పించారు.




పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీబీఎస్ కళాశాల నిర్వాహకులు

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు,అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

**గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా**

**జరిగేలా చూడాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్**

**రామగుండం :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో ఆగస్టు నెల నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీలు,అడిషనల్ డీసీపీ (అడ్మిన్), ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు. సమావేశంలో ముందుగా పోలీస్ స్టేషన్,డివిజన్,జోన్ వారీగా పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. నిందితుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో కేసుల ప్రస్తుత స్థితిగతులను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా కమిషనరేట్ పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాలు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు,పోక్సో కేసులు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు,గంజాయి కేసులు,రోడ్డు ప్రమాద కేసులతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారీగా ఆన్‌లైన్‌లో నమోదైన పెండింగ్ అంశాలను సమీక్షించారు. నేరాల నియంత్రణకు అధికారులు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై కూడా చర్చించారు.

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని ఆదేశించారు. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల్లో చోటుచేసుకునే పరిణామాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నచిన్న విషయాలు కూడా పోలీసులకు తెలిసే విధంగా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

తీవ్రమైన నేరాలు, పోక్సో,ఎస్సీ,ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదికలు పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, యూఐ కేసులపై డీసీపీలు ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వారానికోసారి సమీక్షించాలని సూచించారు.

ఆస్తి నేరాలు, గొలుసు దొంగతనాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని,సీసీఎస్, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో కనిపించే విధంగా పోలీసింగ్, విస్తృతంగా గస్తీ, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రజలతో సంబంధాలను మరింత పెంచాలని ఆదేశించారు.

మహిళలు,బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లైంగిక నేరాలకు సంబంధించిన కేసులను నిర్దేశిత కాలపరిమితిలోగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. షీ టీమ్స్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, వినాయక మండపాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

కేసుల దర్యాప్తుతో పాటు కోర్టు కేసుల పరిష్కారంపై కూడా అధికారులు వ్యక్తిగతంగా దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసి,నేర నిర్ధారణ శాతాన్ని పెంచేందుకు డీసీపీలు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కోర్టు కేసుల పురోగతిని సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లను (ఎన్‌బీడబ్ల్యూ) ప్రత్యేక దృష్టితో అమలు చేయాలని ఆదేశించారు.

గంజాయి అక్రమ సరఫరా,రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదృశ్యమైన వ్యక్తుల కేసులను డీఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆర్థిక నేరాల్లో నేరపూరితంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి, చట్టప్రకారం స్వాధీనం చేసుకోవాలని తెలిపారు.

సైబర్ నేర విభాగం పనితీరును పోలీస్ కమిషనర్ అభినందించారు. చట్టప్రకారం కేసు నమోదు చేయాల్సిన ప్రతి సందర్భంలో తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని సూచించారు. డీజీపీ, సీసీసీ పిటిషన్లతో పాటు ఇతర పిటిషన్లను కూడా త్వరితగతిన విచారించాలని, ఫిర్యాదు నిజమని తేలితే కేసు నమోదు చేయాలని,తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**గణేష్ నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక ఆదేశాలు**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.

వినాయక మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి మండప నిర్వాహకుడి వివరాలను పూర్తిగా సేకరించాలని ఆదేశించారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, కీలక ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు మండప నిర్వాహకులే బాధ్యత వహించాలని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్ల కోసం సంబంధిత శాఖలతో ముందుగానే సమన్వయం చేసుకోవాలని సూచించారు.

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు,రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టినా, వాటిని ఇతరులకు పంపించినా చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సామాజిక మాధ్యమాల విభాగం,నియంత్రణ గది ఏర్పాటు చేశామని,సామాజిక మాధ్యమాల్లో వెలువడే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్,సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డితో పాటు ఇతర సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు
- విశేషంగా తరలివచ్చిన భక్తులు..
- ప్రసాద వితరణ, అన్నదానం..



జొన్నయకుంట వద్ద ఏర్పాటు చేసిన 30 అడుగుల మట్టి వినాయకుని విగ్రహం



ఇందిరానగర్ వద్ద ఏర్పాటుచేసిన ప్రతిమ వద్ద పూజలు అందుకుంటున్న భక్తులు.



మానస థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన భారీ గణనాథుని విగ్రహం

**కావలి (మీ తీర్పు):**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల ఎద్ద ఎద ఎండలులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కావలి పట్టణంలోని శ్రీకలుగోల శాంభవి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన భారీ విగ్రహం భక్తులను ఆకట్టుకున్నది. పట్టణంలోని జొన్నాయిగుంట వద్ద భక్తులు ఏర్పాటు చేసిన 30 అడుగుల మట్టితో తయారుచేసిన విగ్రహం సూపరులను ఆకట్టుకుంది. అదేవిధంగా గాయత్రి నగర్ లోని మహేంద్ర లేఅవుట్ లో ఏర్పాటు చేసిన విగ్రహం, ఇందిరానగర్ వెంగళరావునగర్, జనతా పేట వైకుంఠపురం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు భారీ సెట్టింగ్ లతో అందంగా విద్యుత్ అలంకరణలతో చూడముచ్చటగా తయారు చేశారు.

ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో వినాయక మండపాల వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహక కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు, యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు తదితర కార్యక్రమాలతో ఉత్సవ ప్రాంగణాలు సందడిగా మారాయి. గణనాథుని నామస్మరణతో పట్టణంలోని పలు ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.



గాయత్రి నగర్ లోని మహేంద్ర లేఅవుట్లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం

## యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఎలిగేడు :**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను, సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

యంగ్ ఇండియా పాఠశాల పనులు వేగవంతం చేయాలి

ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలపరిమితికి అనుగుణంగా పనులు పూర్తి చేసేలా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.

అదనపు తరగతి గదులను రెండు నెలల్లో పూర్తి చేయాలి

సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను రెండు నెలల వ్యవధిలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఎస్ఐఆర్ విచారణను మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలి

సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ విచారణను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, సమర్పించిన ప్రతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

ఓటర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో పూర్తి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు

మీ తీర్పు
నిజం మా ధర్మం

## దళితులకు ఆలయ ప్రవేశం కల్పించండి...

**సీపీఎం**



**తొట్టంబేడు,సెప్టెంబర్ 15 :**
తొట్టంబేడు మండలంలోని చియ్యవరం దళితులకు పోలేరమ్మ జాతరలో ఆలయ ప్రవేశం కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన చియ్యవరం గ్రామంలో పోలేరమ్మ జాతర నిర్వహించేందుకు పెద్దలు, అగ్ర కులస్తులు నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేసిన చాటింపులో దళితులు జాతరలో పనులు మాత్రమే చేయాలనీ, పూజా పురస్కారాలు నిర్వహించకూడదంటూ హుకుం జారీ చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. హద్దు మీరితే గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించినట్లు మండిపడ్డారు. ఎనిమిదేళ్ల కిందట పోలేరమ్మ జాతరలో ఇదే తరహాలో దళితులను అగ్రవర్ణాలు అడ్డుకుంటే దళిత సంఘాలు ఉద్యమం చేపట్టి పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆలయ ప్రవేశం కల్పించినట్లు గుర్తు చేశారు. దళితులను బానిసలగానే చూస్తూ కుల దురహంకారానికి పాల్పడ్డ గ్రామ పెద్దలపై ఆర్టికల్ 17 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళితులకు ఆలయ ప్రవేశం కల్పించకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. నాయకులు పెనగడం గురవయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఎల్నినోపై పంచసూత్రాల వ్యూహం

**రైతుల కోసం వ్యూహాత్మకంగా ముందుకు పోతున్న ప్రభుత్వం.**




**కుప్పం,సెప్టెంబర్ 15 :**
రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తుతున్నందున, రైతులను కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపడుతోంది. ప్రతి పంటకూ ఆర్థిక రక్షణగా ఈ నెలాఖరులోగా బీమా చేయించాలని, కృష్ణా బేసిన్లో లో నీటి కొరత వల్ల వరికి బదులు ఉద్యాన, ఆరుతడి పంటలకే ప్రాధాన్యమివ్వాలని రైతులకు సూచిస్తున్నారు. 'రైతన్న మీకోసం' యాక్షన్ కమిటీలు, హైరిస్క్ ప్రాంతాల్లో పశుగ్రాసం విత్తనాల పంపిణీ, జలధార-2 అమలు, సేంద్రీయ సాగుపై అవగాహన, సమర్థ నీటి నిర్వహణతో కూడిన పంచసూత్రాల వ్యూహాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. రైతులకు నష్టం తగ్గించి జీఎల్డీపీ లక్ష్యాన్ని సాధించేలా పాలనా యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోంది.

## కన్నుల పండుగల వినాయక చవితి వేడుకలు

**చౌడేపల్లి సెప్టెంబర్ 15**
వినాయక చవితి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు మండలంలోని ప్రతి గ్రామంలోనూ వీధులలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి స్వామి వారిని అందులోంచి విశేష పూజారి కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం నుంచి బొజ్జ గణపయ్య తొలి పూజలు అందుకున్నారు చౌడేపల్లి పట్టణంలోని నేతాజీ నగర్ బజారు వీధి మృత్యుంజయశ్వర స్వామి ఆలయం కన్యకా పరమేశ్వరి ఆలయం సంత గేటు బత్తలాపురం రోడ్డు గాంధీ వీధి రామస్వామి మండపం తదితర ప్రాంతాలలో 10 నుంచి 18 అడుగుల వరకు గణపయ్యలను ఉంచి ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు ఆయా కేంద్రాల వద్ద భక్తులకు భోజన వసతి కల్పించారు.



## నేడు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు 2026 నోటిఫికేషన్ విడుదల

**బైరెడ్డిపల్లి సెప్టెంబర్15**
బైరెడ్డిపల్లి మండలంలోని 82 పాఠశాలల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు 2026 కు నోటిఫికేషన్ బుధవారం విడుదల చేయనున్నారు. ఈ నెల 18 తేదీ ఓటర్ జాబితా ప్రదర్శన , 25వ తేదీ తుది ఓటర్ల జాబితా , 29వ తేదీ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు జనార్దన్ రెడ్డి, దేశమ్మ తెలిపారు. షెడ్యూల్ ప్రకారము పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకొని , నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎలక్షన్స్ కు ఏర్పాట్లు చేయవలసిందిగా అందరు ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమైనది అని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన భారత విశ్వగురు సంకల్ప సిద్ధి మహాయోగం



**నారాయణవనం సెప్టెంబర్ 15**
పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణంలో జరుగుతున్న భారత విశ్వ గురు సంకల్పసిద్ధి మహాయోగం మొదటిరోజు మంగళవారం "అకల్మష హోమం" 200 25 మంది వేద ఆగమ పండితుల ఆధ్వర్యంలో కొందూరు అశోక రాజు వారి సతీమణి ఇందిరావేణి దంపతులచే అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు 255 మంది వేద పండితులతో ఆకల్మష హోమం నిర్వహించారు. ఈ హోమంలో భాగంగా పంచగవ్య ప్రాసన, వాస్తు హోమం, దీక్ష స్వీకరణ, కంకణ ధారణ, పంచామృత అభిషేకం, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం 4 గంటలనుండి 6 గంటల వరకు ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ అంబటి పూడి రాధేశ్యామ్ శర్మ విచ్చేసి భక్తులు, విద్యార్థులు,అధ్యాపకులను ఉద్దేశించి భారత విశ్వ గురుత్వము మరియు సనాతన ధర్మం అనే అంశంపై ప్రవచనాలు తెలియజేశారు. సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు 255 మంది వేద పండితులు హోమం నిర్వహించారు. ఈ హోమంలో భాగంగా విశ్వక్షణ పూజ, పుణ్యవచనం, అగ్ని మధనం, కుంభ ప్రతిష్ట, వెంకటేశ్వర మూలవిరాట్ సంప్రోక్షణ, కుంభ ఆరాధనం, సమస్త గ్రహ పీడిత పరిహారక, నవగ్రహ మూల మంత్ర హోమం, చతుర్వేద పారాయణం, రామాయణ సుందరకాండ, భగవత అరుణ పారాయణం, మహా నైవేద్యం మహా మంగళ హారతితో పాటు తీర్థప్రసాద వినియోగం కార్యక్రమంతో సంపూర్ణంగా ముగించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రాజు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాసు మోదీ" భారత విశ్వగురు సంకల్ప సిద్ధి మహాయోగం " తొమ్మిది రోజులపాటు నవా




హ్నాక దీక్ష 15 -
9- 2006 నుండి 23- 9 - 2026 వరకు 20025 మంది వేద ఆగమ పండితులతో 115 హోమం గుండాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని భక్తులు తో




పాటు ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దైవ కృప పొందుతారని ఆశిస్తూ అందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని

## పలుచోట్ల శ్రీవినాయక స్వామిని దర్శించుకున్న... ఎమ్మెల్యే బొజ్జల దంపతులు



**శ్రీకాళహస్తి సెప్టెంబర్ 15 :**
వినాయక చవితి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను దర్శించుకోవడం జరిగింది. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మన శ్రీకాళహస్తి ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది వినాయక ఉత్సవాల సందర్భంగా మండపాలకు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉచిత విద్యుత్ సరఫరా అమలు ఏ విధంగా ఉందో, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయో లేదో మండప నిర్వాహకులతో మాట్లాడి తెలుసుకున్నాను. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యం పట్ల ఉత్సవ కమిటీలు సంతృప్తి వ్యక్తం చేశాయి.గణనాథుని కృపతో రాష్ట్రం, శ్రీకాళహస్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ఎమ్మెల్యే కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలాఆనంద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుబ్బయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు , నాగమల్లి దుర్గ, రవీంద్ర,కన్నలి ప్రతాపరెడ్డి, నెమలూరు బుజ్జి,వినయ్,వజ్రం కిషోర్, తదితర నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**సదుం సెప్టెంబర్ 15**
సదుం మండలంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ, వీధులలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి స్వామి వారిని వాటిలో నిలిపి విశేష పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. సదుం పట్టణంలోని బలిజ వీధి, వాల్మీకి వీధి, అరవ పాలెం, వి ఆర్ ఆర్ కాలని, భాస్కర్ రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆయా విగ్రహాలను జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పల్లెల్లో కూడా ప్రతి వీధిలో విగ్రహాలు ఏర్పాటు చేశారు. సదంలోని బ్రాహ్మణ వీధిలో రచ్చబండ వద్ద ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజ నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. ఇందులో భాగంగా భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు. అన్నదానం ఏర్పాటు

## 21లోగా మద్యంషాపులకు రెన్యూవల్ చేసుకోవాలి

**-- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయశేఖర్**



**కార్వేటినగరం: సెప్టెంబర్ 15**
ప్రభుత్వం ప్రకటించిన తేదీ లోపు మద్యంషాపులను రెన్యూవల్ చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ తలమాల విజయశేఖర్ అన్నారు. మంగళవారం కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయం లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 113 మద్యం షాపులు ఉన్నాయని వాటికి ప్రభుత్వం ప్రకటించిన గడువు పూర్తి కావడంతో మద్యం షాపు యజమానులు ఈ నెల 21 తేదీ సాయంత్రం 5 గంటలలోపు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. అలా లేని యెడల ఆ మద్యం షాపులకు మరో సారి రీ టెండర్ పిలవడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు ఇన్ స్టాల్ మెంట్ ద్వారా ప్రభుత్వానికి నగదు చెల్లించడం జరిగిందని, ఈ ఏడాది మూడు కంతుల్లోనే నగదు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రాసెసింగ్ ఫీజు కింద కమిషనర్ పేరుతో రూ.5 వేలు ఆన్ లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్వేటినగరం ఎక్సైజ్ పరిధిలోని నాలుగు మండలాలకు గాను 10 మద్యం షాపులు ఉన్నాయి.అందులో కార్వేటినగరంలో 3, వెదురుకుప్పంలో 2, శ్రీరంగరాజపురంలో 2, పాలసముద్రంలో 1 చొప్పున ఉన్నాయి.వాటితో పాటు కల్లుగీత కార్మికులకోసం ఏర్పాటు చేసిన మద్యం షాపులు, వెదురుకుప్పం,పాలసముద్రం మండలాలలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 10 షాపులు నిలుస్తున్నాయని వాటికి కూడా 2026-27 సంవత్సరానికి టెండర్ పూర్తి అయ్యిందని పేర్కొన్నారు.ఈ నెల 21 లోపు ఆన్ లైన్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసు,సిఐ శిరీష దేవి, ఎస్.ఐ శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తల్లుల కాలక్షేపం చేస్తూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వకండి

**- సూపర్వైజర్ రోజా రమణి**



**కార్వేటినగరం సెప్టెంబర్ 15 :**
కార్వేటి నగరంమండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎం ఎం విలాసం సచివాలయం, ఎన్ ఆర్ కండ్రిగ, కేశవ కుప్పం గిరిజన కాలనీ, కేకే కండ్రిగ అంగన్వాడి పాఠశాలలును కలిపి గుండు గాని దళితవాడ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ రోజా రమణి ఆధ్వర్యంలో పోషణ్ మాసం 2026 - మన అంగన్వాడి మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు కలిగిన ప్రోటీన్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులు టీవీలకు, కాలక్షేపం మాటలకు స్వస్తి చెప్పి పిల్లలతో గడపాలని అలాగే మొబైల్ ఫోన్లకు పిల్లలకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మమత,శాంతి,జ్యోతి, రమణమ్మ, నీలవేణి, చాందిని అంగన్వాడి సహాయకులు, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## గణనాథుడి చెంతకు.. బొజ్జల రిషిత రెడ్డి

**వివిధ మండపాల్లో అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన రిషిత రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా**





**రేణిగుంట**

వినాయక చవితి ఉత్సవాలు రేణిగుంటలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రేణిగుంట బస్టాండ్, రిజిస్టర్ ఆఫీస్ సమీపం, జిమ్‌లైన్, గౌరీనగర్, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను వారు దర్శించుకున్నారు. ఆయా మండపాల వద్ద భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల కమిటీ సభ్యులను, కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న మహిళలను రిషిత రెడ్డి అభినందించారు. వారికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మండపాల వద్దకు వచ్చిన రిషిత రెడ్డిని భక్తులు ఆప్యాయంగా పలకరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాదేశిక ఓటర్ల జాబితా విడుదల

**కార్వేటి నగరం సెప్టెంబర్ 15 :**




కార్వేటి నగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం లకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ కేంద్రముల ప్రచురణ ధృవీకరణ పత్రములును మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాధిక సింగిరెడ్డి విడుదల చేయడం జరిగింది. పై పోలింగ్ స్టేషన్ మార్పులు చేర్పులు ఉన్నట్లు అయితే బుధవారం లోగా తెలుపగలరు అన్నీ తెలపడం జరిగింది మరియు రేపు మధ్యాహ్నం వివిధ పొలిటికల్ పార్టీలతో మీటింగ్ నిర్వహించ బడుతుంది అని తెలియజేస్తున్నాము.

## ఇలగునూరు, రౌతుసూరమాల ఎస్టీ కాలనీ వాసులకు అన్నదానం చేసిన... గాలి బ్రదర్స్



**తొట్టంబేడు, సెప్టెంబర్ 15 :**

తొట్టంబేడు మండలంలోని ఇలగునూరు,రౌతుసూరమాల పంచాయతీల పరిధిలో ఉన్న గిరిజనులకు వినాయక చవితి పండుగ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో గాలి మురళి నాయుడు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు పండగల పర్వదినాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇలగునూరు మాజీ సర్పంచ్ మధునాయుడు,లక్ష్మయ్య,శివ,ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మోక్ష గణపతి ఆలయంలో విశేష పూజలు

**చౌడేపల్లి సెప్టెంబర్ 15**

మండలంలోని పంచాయతీ కేంద్రం శెట్టిపేట లో గల మోక్ష గణపతి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు వినాయక చవితిని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ దాత మాదిరాజు లక్ష్మణరాజు పతిరాజు దంపతులు ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి వేద పండితుల ఆధ్వర్యంలో ఘనపయ్యకు తొలి పూజ చేసి విశేష అభిషేకాలు పూజలు జరిగాయి ఆ తర్వాత 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాలలో స్వామి వారు ఊరేగారు ఇందులో భాగంగా ఆలయంలో తయారు చేయబడ్డ లడ్డుకు మంచి గిరాకీ ఏర్పడింది వేలంపాటలో రెడ్డి రూ 1,49,116లు కుడుముల హారాన్ని సురేష్ 32వేలకు పాడి దక్కించుకున్నారు ఈ

# సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలకు ప్రాధాన్యమివ్వాలి

- **బీసీఎన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీసీ నాగరాజ్.**
- **కె.ఈ.సి.లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు.**



**కుప్పం, సెప్టెంబర్ 15 :**

కుప్పం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలను కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ ప్రముఖ ఇంజనీర్, దేశ నిర్మాణంలో విశేష సేవలందించిన భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కరన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సర్ ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంజనీరింగ్ రంగానికి ఆయన చేసిన అపారమైన సేవలను, దేశ అభివృద్ధిలో ఆయన పోషించిన కీలక పాత్రను వక్తలు గుర్తుచేశారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఆధునిక సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్, స్మార్ట్ టెక్నాలజీస్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మరియు సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌లిలి వంటి రంగాల్లో ఇంజనీర్లకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు మరియు సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసే దిశగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సర్ ఎం. విశ్వేశ్వరయ్య జీవితం నేటి తరం ఇంజనీరింగ్ విద్యార్థులకు గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయనలోని క్రమశిక్షణ, నిబద్ధత, కష్టపడి పనిచేసే తత్వం, సాంకేతిక నైపుణ్యం మరియు దేశభక్తి ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు నైతిక విలువలుఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. భాస్కరన్, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరుని దర్శించుకున్న... మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి సెప్టెంబర్ 15**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం, భాస్కరపేటలో శ్రీ విజయ గణపతి ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వరుని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న రావి చెట్టుకు వేప చెట్టుకు భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు.అనంతరం శ్రీ విజయ గణపతి ట్రస్ట్ వారు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం నిర్వహించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రీ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో ప్రజలు తలపెట్టే ప్రతి కార్యం దిగ్విజయంగా పూర్తి కావాలని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పులి రామచంద్ర, అప్పిని సుధాకర్, పులి హేమ సుందర్, పులి రాజా, ఈశ్వరయ్య, మోహన్ కృష్ణ, జగదీష్, బండారు రవి, పులి సురేంద్రబాబు,కటికాల రమేష్, గిరి, సాయి, దేవి, కన్నా వెంకటేశ్వర్లు , నరసింహులు, వీర కన్నయ్య, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, అస్లాం, నజీర్, యాకూబ్ తదితరులుపాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి

**చౌడేపల్లి సెప్టెంబర్ 15**



గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి చెందిన సంఘటన మంగళవారం చౌడేపల్లిలో చోటుచేసుకుంది చౌడేపల్లి సంత గేటుకు చెందిన ఇక్కలూరి రాజేష్ 42 ప్రజాశక్తిలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు గత కొంతకాలంగా ఆయన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు ఈ క్రమంలో ఉదయం ఇంట్లో ఉండగా ఛాతిలో నొప్పి రావడంతో ఉన్నట్టుండి అక్కడే కుప్పకూలి మృతి చెందాడు మృతునికి అనారోగ్యం తో ఉన్న తండ్రి తల్లి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మరణ వార్త వినగానే ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా తరలివచ్చి కుటుంబ సభ్యులకు రూ 50వేలు అందించారు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో దహనక్రియలను అత్యంత వైభవంగా నిర్వహించారుద.

## నెల్లిపట్ల లో శ్రీ వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొన్న జడ్.పి.చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

**బైరెడ్డిపల్లి సెప్టెంబర్15**



వినాయకచవిత సందర్భంగా బైరెడ్డిపల్లి మండలం. నెల్లిపట్ల లో వినాయక చవితి సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు , వైకాపా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి ఎంపీపీ రెడ్డప్ప , జెడ్పిటిసి కేశవులు వైస్ ఎంపీపీ భర్త జై కుమార్ , అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బైరెడ్డిపల్లి లోనిసోమవారం.. బైరెడ్డిపల్లి లోని దళితవాడ లో,ఇందిరమ్మ కాలనిలో జరిగిన వినాయక నాయకుని పూజలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి,. .బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, మాజీ వైస్ సర్పంచ్ తబ్రేజ్ భాష ,మండల మైనారిటీ అధ్యక్షుడు ఫైజుల్లా ,మండల బూత్ కమిటీ అధ్యక్షుడు షాకీర్ ,చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి దినేష్ తదితరులు పాల్గొన్నారు.బీసీ కాలనీ ,ఎస్.సి.కాలనీ లో మొగసాల సోదరులకు నిర్వాహకులు సత్కరించి,ప్రసాదం అందజేశారు.

## లక్కనపల్లి లో కోలాహలంగా శ్రీ వినాయక చవితి వేడుకలు



**బైరెడ్డిపల్లి**

**సెప్టెంబర్15**

బైరెడ్డిపల్లి మండలం లోని లక్కనపల్లి లో ఆదివారం రాత్రి కోలాహలంగా శ్రీ వినాయక చవితి పూజ వేడుకలు గ్రామస్థుల సహకారం తో గ్రామ పెద్ద రఘుచంద్ర గుప్త ఆధ్వర్యంలో స్థానిక భజనగుడి వద్ద శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి విశేష పూజలు

# ఉత్తమ మైన జీవన విధానానికి ఆధ్యాత్మిక రంగమే సరైన మార్గం

**సీ కే లావణ్య బాబు**

**చిత్తూరు సెప్టెంబర్ 15**

ఉత్తమ మైన జీవన విధానానికి ఆధ్యాత్మిక రంగమే సరియైన మార్గమని షిర్డీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి లావణ్య బాబు పేర్కొన్నారు. కాణిపాకం సమీపం లోని శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ మహా శక్తి క్షేత్రం నందు మూడు రోజుల ధ్యాన మహా యజ్ఞం ఇనాగు రేషన్ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్య క్రమానంతరం ప్రసంగించారు.30 సంవత్సరాల క్రితం పత్రీ సర్ తో కలిసి మూడు రోజుల ఆధ్యాత్మిక కార్య క్రమంలో పాల్గొన్న విషయాలు ఆయనతో పంచుకున్న అనుభవాలు వారి నుండి పొందిన ఆత్మ జ్ఞానం గుర్తు చేసుకున్నారు. ఆనాపానసతి ధ్యానం గురించి, శ్వాస మీద ధ్యాస ధ్యానం గురించి పత్రీ సర్ 30 సంవత్సరాల క్రితం చెప్పిన విషయాలు తన నెంతో ఆకట్టు కున్నాయని అలాంటి గురువు మనకు దొరకడం మన అదృష్టమని పేర్కొన్నారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ఇది సరియన మార్గమని ఈ మార్గాన్ని ఎవ్వరూ వదిలి పెట్టవద్దని సూచించారు. 30 సంవశ్చరాల తర్వాత పత్రీ సర్ కు సంబంధించిన ఆధ్యాత్మిక కార్య క్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్లు జక్కా రాఘవ రావు, ఆచార్య శ్రీనివాస్, బ్రహ్మర్షి ప్రేమనాథ్, పత్రీ సర్ పి ఏ శివ ప్రసాద్, దివాంజీ, శైలజ, జెతవనం ప్రభాకర్, సంగీతబాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో మొట్ట మొదటి సారి అత్యంత శక్తి వంత మైన క్షేత్రం కాణిపాకం శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ మహా శక్తి క్షేత్రం నందు మూడు రోజుల ధ్యాన మహా యజ్ఞం అంగరంగ వైభవంగా ప్రారంభం కావడం చాలా ఆనంద దాయక మని ఈ క్షేత్రంలో ఉన్నటువంటి రుద్రపీఠం గురించి, బోధి వృక్షం గురించి గొప్పగా వివరించారన్నారు. 365 రోజులు నిత్య అన్నదానం, వచ్చిన వారికి ఉచిత వసతి సదుపాయం ఏర్పాటు చేస్తూ ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వ హిస్తున్న గోపాల కృష్ణ మూర్తి సతీమణి రాధిక ను ప్రశంసిస్తూ వారి కుటుంబం మొత్తం ఈ మార్గంలో ప్రయాణించడం శుభ పరిణామ మన్నారు. 7 గంటల సామూహిక సంగీత ధ్యానం, భగవద్ గీత ప్రవచనాలు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ల అనుభవాలు, సాంస్కృతిక కార్య క్రమాలు విపరీతంగా ఆకట్టుకున్నాయన్నారు. ముఖ్య అతిథి లావణ్య బాబును దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, తదుపరి సీనియర్ పిరమిడ్ మాస్టర్లు విశేషంగా సేవ లందించిన మాస్టర్లందరిని వేదిక పైన సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దాదాపు 1000 మంది పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో సంస్థ నిర్వాహకులు, డాక్టర్ గోపాల కృష్ణ మూర్తి, రాధిక, లోహిత్, పవిత్ర, మాధురి, అశ్విత్, జ్యోష్ణ అనేక ప్రాంతాల సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు. డాక్టర్ బి గోపాల కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# అదిరిందయ్య బైరి

- షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య కు ప్రత్యేక పూజలు
- సూళ్లూరుపేట పట్టణంలో హైలెట్ షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య మండపం
- బొజ్జగణపయ్య విగ్రహం సైతం హైలెట్
- తండ్రి శివయ్య తనయుడు బొజ్జగణపయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు
- అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- 5రోజులు పాటు ప్రత్యేక పూజలు
- 4వ రోజు సినీ నేపధ్య గాయకులు రాము చే ప్రత్యేక పాటకచ్చేరి
- సూళ్లూరుపేట యువకుడు ,స్వర గోపురం ఆర్కిష్ట అధినేత సురేష్ చే 4 రోజుల పాటు సంగీత కార్యక్రమాలు
- అధ్యక్షుడు బైరి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో, సాంస్కృతిక విభాగం కార్యదర్శి పొన్నా కాటయ్య పర్యవేక్షణలో

**అంగరంగ వైభవంగా, అట్టహాసంగా, ఎంతో అద్భుతంగా, చూడముచ్చటగా ఆకాశమంత పందిరిలో కొలువుదీరాడు షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య.తన తండ్రి శివయ్య ను పైనా ఉంచుకుని భక్తులకు దర్శనం ఇస్తున్నారు షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య. కార్యనిర్వహకులు, జై గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, పెద్దలు ప్రముఖ న్యాయవాది బైరి పార్థసారథి రెడ్డి గత 29 సం!!ల నుంచి భక్తి శ్రద్ధలతో, వినాయక స్వామి వారి మీద వున్న అభిమానంతో స్వామి వారికి తన మిత్ర బృందం తో కలసి సేవా చేస్తున్నారు.కాణిపాకం బ్రహ్మోత్సవాలు లాగా సూళ్లూరుపేట షార్ బస్టాండ్ సెంటర్లో ప్రతి సం!! బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు నిర్వాహకులు. వ్యయప్రయసాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో, దాతలు కొంత సహాయసహకారాలు అందిస్తే మిగతా స్వామి వారి మీద భక్తి తో కమిటీ చేయూతతో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు నిర్వాహకులు.కమిటీ అధ్యక్షుడు బైరి పార్థసారథి రెడ్డికి తోడుగా బైరి ముఖ్య అనుచరుడు, జనసేన పార్టీ సూళ్లూరుపేట పట్టణ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, యువనేత పొన్నా కాటయ్య ముందుండి సాంస్కృతిక కార్యక్రమాలు నడిపిస్తారు.రాములు వారికి ఆంజనేయ స్వామి వారు ఎలాగో బైరికి పొన్నా కాటయ్య అలాగా....... గురువుకు తగ్గ శిస్యుడు పొన్నా కాటయ్య.**

ఎడిటర్(మీతీర్పు) :
గణేష్ మహరాజ్ కి జై అనే నినాదాలు మధ్య భక్తులు కేరింతలు మధ్య షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య కమిటీ అధ్యక్షుడు బైరి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో షార్ బస్టాండ్ సెంటర్లో బొజ్జగణపయ్య కొలువుదీరాడు. ఈ సం!! షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య చూడముచ్చటగా, కళ గా భక్తులకు దర్సనం ఇస్తున్నారు. అందంగా అద్భుతమైన రీతిలో ఆకాశమంత పందిరి వేసి భక్తులను ఆకర్షించేందుకు ప్రత్యేక కృషి చేశారు నిర్వాహకులు. షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య దర్సనం కోసం భక్తులు పోటెత్తారు. బొజ్జగణపయ్య సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీ కార్యదర్శి పొన్నా కాటయ్య ఆధ్వర్యంలో ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు హైలెట్. వరంగల్ నుంచి వచ్చిన జానపద కళాకారులతో నిర్వహించిన కార్యక్రమం అదిరింది అయ్యా కాటయ్య అనే స్థాయి లో జరిగింది. సూళ్లూరుపేట యువకుడు ,స్వర గోపురం ఆర్కిష్ట అధినేత సింగర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాట కచ్చేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. యువత ఆట పాటలతో కార్యక్రమం మొత్తం సినిమా సెట్టింగులు తలిపించాయి. సింగర్ సురేష్ గొంతును గాన గంధర్వులు ఎస్.పి బాల సుబ్రహ్మణ్యం గొంతు తో పోల్చారు



ప్రేక్షకులు.సింగర్ సురేష్ మంచి భక్తి గీతాలు పాడి ప్రేక్షకులను ఆకట్టుకుంది.మూడో రోజు నాట్య కళాకారిణి కవిత బృందం చేసిన నాట్యాలు ప్రేక్షకులకు ఆహ్లాదాన్ని పంచాయి.అద్భుతంగా చేశారు చిన్నారులు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బైరి పార్థసారథి రెడ్డి, సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీ కార్యదర్శి పొన్నా కాటయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**బొజ్జగణపయ్య సేవలో తిరుమూరు సుధాకర్ రెడ్డి**





షార్ బస్టాండ్ బొజ్జగణపయ్య తొలి పూజలో, శ్రీ చెంగళ్ళమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నేత, ప్రముఖ న్యాయవాది తిరుమూరు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. బొజ్జగణపయ్య కు ప్రత్యేక పూజలు చేశారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ , మరియు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993